# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్




జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలంలో ఉప్పుమడుగు లో 10 లక్షలతో మహిళా సంఘం భవనానికి రామాజీ పెట్ జగన్నాథ్ పూర్ గ్రామాల్లో 20 లక్షల చొప్పున గ్రామపంచాయతీ 10 లక్షల చొప్పున మహిళ సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ రామాజీపేట గ్రామంలో సీసీ కెమరా లను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు విద్య తోనే సమాజంలో గౌరవం ఉంటుందని కస్తూర్బా పాఠశాల కళాశాల పనులు దాదాపు పూర్తి కావచ్చింది జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారునూతనం భవనంతో కళాశాలలో అదనంగా 100 బాలికలకు ఉపయోగం అన్నారు జగిత్యాల లో మహిళా డిగ్రీ కళాశాలతో విద్యార్థిని లకు చాలా ఉపయోగంగా ఉందని ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తా అన్నారురాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు గా సాగుతున్నాయని సన్న బియ్యం 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని అత్యధిక పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు చేయడం రైతు భరోసా రుణ మాఫీ తో రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పండగలా జరుగుతున్నాయని రాష్ట్రంలో విద్యా వైద్యం వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు గ్రామాల్లో నీటి వృథా లేకుండా చూడాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి ఇసుక సరఫరా లో సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్ని కుల సంఘాల భవనాలకు నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు గ్రామ ప్రజలకు ప్రజా పాలన అందించడానికి నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తానని బ్రిడ్జి నిర్మాణానికి డిల్లీ లో కేంద్ర మంత్రిని సైతం కలవడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి విషయం తీసుకెళ్లడం జరిగిందని చెక్ డ్యామ్ నిర్మాణంతో జగన్నాద్ పూర్ లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం సజావుగా సాగిందని అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం తో కలిసి పని చేసి మరింత అభివృద్ధి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి డిఈ మిలింద్ సర్పంచ్ లు పరాచ శంకర్ రోజా బెజ్జంకి మోహన్ ఉప సర్పంచ్ మల్లయ్య సుధీర్ రెడ్డి గంగాధర్ ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు ఏనుగు మల్లారెడ్డి సంధ్యారాణి సురేందర్ నాయక్ గన్నే రాజిరెడ్డి శేఖర్ రెడ్డి తంగేళ్ళ రమేష్ మొకీద్ కొండల్ రెడ్డి మున్ను తిరుపతి గౌడ్ ముత్తన్న ఏఈ ప్రసాద్ వార్డు సభ్యులు మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం..

**ఆర్థికంగా ఇబ్బంది ఉన్న రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..**
**జీవన్ రెడ్డి పార్టీ మారడం వ్యక్తిగత విషయం..**
**కాంగ్రెస్ పార్టీకి లక్షలాదిమంది కార్యకర్తలు ఉన్నారు..**
**2029 లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి...**
**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించడం తప్ప కొనుగోలు విషయంలో రాష్ట్రానికి ఎలాంటి సహకారం అందించడం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలవరం లింబాద్రి మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడిలో భాగంగా జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేశారని మంత్రి తెలిపారు రైతులు పండించిన మొక్కజొన్న పంటలు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వివరించారు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 2400 రూపాయలకు క్వింటాల్ మక్కలు కొనుగోలు చేస్తున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివరించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలతో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు 500 కోట్ల రూపాయల భారం పడుతుందని మంత్రి తెలిపారు ప్రజల కోసం బాధ్యతగా పని చేస్తున్న ప్రభుత్వం కనుక రైతుల కోరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలోని నాలుగు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా మొక్కజొన్నలు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని మంత్రి సూచించారు

**పార్టీ మారడం జీవన్ రెడ్డి వ్యక్తిగత నిర్ణయం..**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారడం ఆయన వ్యక్తిగత విషయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం నేపథ్యంలో పార్టీ మారవద్దని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు స్వయంగా కలిసి పార్టీ మారవద్దని కోరినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు వందేళ్ళ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని మంత్రి తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే శ్రీశైలం నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించామని మంత్రి గుర్తు చేశారు 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి మర్చిపోయారని మంత్రి అన్నారు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఒక్క హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదని మంత్రి ఆరోపించారు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామన్నారని కానీ ఏనాడు దళితులను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి తీరుతామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండతో 2029లో సైతం రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్రంలో గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వంతో చేయించాల్సిన పనులను పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు తూకం నిల్వ చెల్లింపుల ప్రక్రియను రైతులు తమ పంటను శుభ్రం గా తీయుమశాతం ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని మార్క్ పేడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కావున రైతులు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో 2400 మద్దతు ధరతో ధాన్యాన్ని విక్రయించుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య మెట్పల్లి ఆర్డీవో మెట్పల్లి తాసిల్దార్ మార్క్ పేడ్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యం యోగా తోనే సాధ్యం...

**జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవార్చుకోవాలి...**
**ఆరోగ్య సంరక్షణకు యోగ ఎంతో అవసరం...**





జగిత్యాల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లో ఉదయం యోగా భవన్ లో యోగా ప్రదర్శన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సుజాత తో కలిసి ప్రారంభించారు ఈ శిబిరంలో హోమియోపతి ఆయుర్వేదం ఇతర ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఔషధాలు అందించడం జరుగుతుంది ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా అలవార్చుకోవాలన్నారు ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు యోగా ఆయుర్వేదం హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సుజాత వివిధ జిల్లా స్థాయి అధికారులు సంబంధిత శాఖ అధికారులు వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక...

**వారం రోజులు రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ క్యాంపెనింగ్ కార్యక్రమం...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల రోడ్డు భద్రత ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ డీఆర్ఎస్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారం రోజుల పాటు ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ( సురక్షితంగా – సజీవంగా గమ్యాన్ని చేరాలి) అనే నినాదం తో రోజుకు ఒక తీరు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కోరారు బ్లాక్ స్పాట్ల గుర్తింపు ట్రాఫిక్ సిగ్నల్స్ మరమ్మత్తులు రంబుల్ స్ట్రిప్స్ సీసీ కెమెరాలు అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యం జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీఆర్ఎస్సీ చైర్మన్ బి సత్యప్రసాద్ ఆదేశించారు శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పని తీరును చైర్మన్ సమీక్షించి సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్ఓను సూచించారు కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్స్ తొలగించాలని ఆదేశించారు జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్ అండ్ బి శాఖ సమీక్ష జరిపింది జగిత్యాల పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు రాయపట్నం కోదాడ రోడ్డులో 23 లక్షల రూపాయల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు చైతన్య పాఠశాల సమీపంలో 21.50 లక్షల రూపాయల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు మెట్పల్లి రంగారావుపేట రోడ్డులో 12 లక్షల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు రోడ్డు పక్కన పెరిగిన పొదలు చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్ మున్సిపల్ అధికారులకు సూచించారు ప్రమాదాలకు దారి తీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్‌తో పూడ్చాలని ఆదేశించారు ఎన్‌హెచ్ 63 ఎన్‌హెచ్ 563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు ఎన్‌హెచ్–63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు ఎన్‌హెచ్–563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు తగు చర్యలు తీసుకున్న ప్రదేశాలను డీఎస్పీ ఆధ్వర్యంలో జట్టుగా సందర్శించి మాత్రమే వచ్చే సమావేశానికి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు మెట్పల్లిలో ఆరపేట వై జంక్షన్ పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు అన్ని శాఖలు సమన్వయంతో పని.చేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు హెల్మెట్ ధారణపై కఠిన అమలు ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బిఎస్ లత బి రాజ గౌడ్ జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మావోయిస్టు నేత తిప్పిరి తిరుపతిని కలిసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జి ని కోరుట్ల పట్టణంలో గల ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు తో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు...




**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**

కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు హోటల్స్ టిఫిన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని 12 వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు అలాగే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని సూచించారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం–2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ హేమంత్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల అధ్యక్షునిపై దురుసుగా ప్రవర్తించిన ఎస్సై

**రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన బిజెపి నేతలు**



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో అక్రమంగా ఆవరణ తరలిస్తున్నారని సమాచారంతో గో రక్ష కార్యకర్తలకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి పై ఎస్సై దుర్గ ప్రవర్తించినందుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు

# దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) మహబూబ్‌నగర్‌లో మెడికల్ సేవలు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వ దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ ఈ నెల 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల లో

భాగంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయుష్, హోమియోపతి, యునాని వైద్య శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు. అనంతరం మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను, మెడికల్ కాలేజీలో,నర్సింగ్ కాలేజీ లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కావలసిన మౌలిక సౌకర్యాల కల్పన,సమస్యలు గురించి వారి నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను దక్షిణ తెలంగాణ వైద్య రంగానికి కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ సేవలతో రిఫరల్ ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మెడికల్ కాలేజ్‌లో సీట్ల పెంపు, పీజీ కోర్సుల విస్తరణ, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయాలు, ఆడిటోరియం నిర్మాణం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్త టీచింగ్ హాస్పిటల్ భవనం పనులు త్వరలో పూర్తిచేసి, జూన్ నెలలో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, టీచింగ్ హాస్పిటల్ ప్రారంభంతో పాటు హాస్టల్స్ భవనం మరియు ఆడిటోరియం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రికి అవసరమైన అదనపు మౌలిక సదుపాయాలను ప్రభుత్వం పూర్తిగా సమకూర్చుతుందని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌ను సూపర్ స్పెషాలిటీ మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దక్షిణ తెలంగాణలోని నారాయణపేట్, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు మహబూబ్‌నగర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రిఫరల్ సెంటర్‌గా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పార.ఇందులో భాగంగా ఎంఆర్ఐ వంటి ఆధునిక వైద్య సదుపాయాలను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావడం,సర్జరీలకు రోబోటిక్స్ వైద్య పరికరాలు,అత్యాధునిక ఆపరేషన్ థియేటర్,ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ రిట్రీవల్ సెంటర్, వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ వంటి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. అలాగే, మెడికల్ కాలేజ్‌లో ప్రస్తుతం ఉన్న 21 విభాగాలకు అదనంగా మరో 14 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసి, హైదరాబాద్ లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ధీటుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యంగా సర్జికల్ విభాగాలను బలోపేతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. టీచింగ్ ఫ్యాకల్టీ కొరతను తీర్చేందుకు భారీగా నియామకాలు చేపడుతున్నామని, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఇప్పటికే 172 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. ప్రొఫెసర్ ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు.

2232 నర్స్ లను రాష్ట్రం లో కొత్తగా నియామకం చేస్తున్నట్లు తెలిపారు.అలాగే జిల్లాలో ఉన్న 100 నుండి 150 పడకల సెకండరీ ఆసుపత్రులను కూడా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. ప్రతి 30 నుండి 35 కిలోమీటర్ల పరిధిలో థర్డ్ లెవెల్ ట్రామా కేర్ సెంటర్లను, ప్రతి 25 కిలోమీటర్ల పరిధిలో ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, విద్యార్థులకు మెరుగైన మెడికల్ ఎడ్యుకేషన్ అందించడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తర్వాత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ ను సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య సేవలు,చికిత్స గురించి తెలుసుకున్నారు.మహబూబ్‌నగర్ ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల అభివృద్ధి, అవసరమైన మానవ వనరుల సమీకరణలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వైద్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్‌లో మెడికల్ కాలేజ్ స్థాపనను ప్రస్తావిస్తూ, ఈ ఆసుపత్రికి మంత్రి గారికి ఏదో సంబంధం ఉందని ఆయన చెప్పారు. తాను గతంలో ఎమ్మెల్యేగా, డికె అరుణ మంత్రిగా ఉండేవారు ఆ సమయంలో మెడికల్ కాలేజ్ అవసరాన్ని పలు మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో సంబంధిత మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపి, ప్రపోజల్స్‌ను ముందుకు తీసుకెళ్లడంలో నాడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ కీలక పాత్ర ఉందని వివరించారు. మంత్రిగారి చొరవతోనే మహబూబ్‌నగర్‌లో మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి ఏర్పాటుకు దారి తీసిందని, దీంతో స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న మంత్రిగారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి ప్రారంభించారు.అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ పాత పాలమూరు లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో మహబూబ్ నగర్ రూరల్, భూత్పూర్, చిన్న చింతకుంట, దేవరకద్ర, హన్వాడ ఐదు మండలాలలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మేయర్ గుమ్మాల మమత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, 45 వ డివిజన్ కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదతుల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండిత దీన్ దయాలు ఉపాధ్యాయ ప్రశిక్ష అభియాన్ 2026

### కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్




కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్-2026 మండల ప్రశిక్షణ శిబిరంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భైంసా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్-2026 ఇంచార్జి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సోలార్ విద్యుత్ పర్యావరణ హితం

### ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ దురిశెట్టి మనోహర్




మెట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి) ప్రతీ విద్యుత్ వినియోగదారుడు ఇంటి పైకప్పు మీద సోలార్ ఫలకలు బిగించుకొని పర్యావరణానికి అనుకూలమైన హరిత ఇంధన ఉత్పత్తి చేయాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ దురిశెట్టి మనోహర్ తెలిపారు శుక్రవారం ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు తద్వారా 1కిలో వాట్ కు 30 వేలు 2కిలో వాట్లకు 60వేలు 3కిలో వాట్లు అంతకు పైన 78వేల సబ్సిడీ పొందవచ్చని ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ దురిశెట్టి మనోహర్ వెల్లడించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్తున్నాయన్నారు ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఒక కోటి ఇండ్లపై సోలార్ ఫలకల బిగింపు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు పీఎం సూర్యఘర్ ప్రచార రథం ద్వారా మెట్ పల్లి లో విద్యుత్ అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది వినియోగదారులకు సోలార్ ఎనర్జీ పై విస్తృత అవగాహన కల్పించారు ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు 2554 మంది లబ్ధిదారులు 8896 కిలోవాట్ల సోలార్ ఫలకలు బిగించుకున్నందుకు గానూ 17.43కోట్ల రూపాయల సబ్సిడీ వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ అవగాహన కార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ రవి ఏఈలు అజయ్ స్రవంతి లైన్ ఇన్స్పెక్టర్లు సురేష్ హరిప్రసాద్ రవీందర్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు

## కొండపాక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ డే




కొండపాక ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజు ఆయుర్వేద డాక్టర్ రజిని ఆధ్వర్యంలో కొండపాక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ డే ని పురస్కరించుకొని ఆరోగ్య పరిరక్షణలో భాగంగా యోగా కార్యక్రమాలతో పాటు నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ కోసం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో దీర్ఘకాలిక రోగాలైన మధుమేహం, రక్త పోటుతో పాటు మోకాళ్ల నొప్పులు, శ్వాసకోశ సమస్యలు, నరాల బలహీనత, జీర్ణాశయ సమస్యలు, చర్మ సమస్యలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పలు సూచనలు చేస్తూ ప్రతి రోజు యోగా చేయాలనీ, సరైన ఆహారం తీసుకుంటూ, కాలానుగుణంగా జీవిత విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, ఆయుష్ , స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలకు అవార్డు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)

షీ ఫర్ స్టెమ్ తెలంగాణ స్టెల్లార్ స్కాలర్షిప్ టిజిటి డబ్ల్యూఆర్డీసీ అవార్డును తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వాసంతి పిళ్ళై తెలిపారు. కళాశాలలో జరిగిన కల్పన షీ ఫర్ స్టెమ్ కార్యక్రమం విజయవంతంగా సాగిందని ఇందులో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఐదు గోల్డ్ అవార్డ్స్ , ప్రతి ఒక్క విద్యార్థికి పదివేల రూపాయలు క్యాష్ ప్రైస్ ను సాధించారని పేర్కొన్నారు. వీటితో పాటుగా కళాశాలకు రెండు లాప్టాప్స్ కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బి. విజయ పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక, వుదయం,దుబ్బాక నియోజకవర్గంలో పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదల గృహ కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగంగా అమలవుతోందని తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో మంగలి సరస్వతి రాము దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కలగడం జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. గృహహీనుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహసౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకునేలా అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, స్థానిక సర్పంచ్ ఎక్కాల శ్యామల మల్లేష్, సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్వనూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పటి సుధాకర్, మాజీ ఎంపీటీసీ స్వామి, పుర్ర నర్సింలు, దుర్గాప్రసాద్, మహేష్, పాల రామాగౌడ్, చందు, పట్నం యాదగిరి, ఎల్లం, తూర్పు రవి, ఇక్బాల్, ఉప సర్పంచ్ రాజు, రామకృష్ణ, యాదిరెడ్డి, స్వామి, నర్సింగరావు, యూసుఫ్, బాకీ మల్లేశం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ,మంత్రుల దగ్గరకు వెళ్ళి నిధులు మంజూరు చేయలేని పరిస్థితి నాది

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



,దుబ్బాక (ఏప్రిల్ 10)ఉప కాలువల నిర్మాణం ద్వారా వ్యవసాయానికి నీరు అందించాలనే లక్ష్యంతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గువ్వ లేగి గ్రామంలో రైతులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్దిపేట ఆర్డీవో సదానందం హాజరై ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలియజేశారు.రైతుల భూములు ఇస్తే వేల ఎకరాలకు సాగు నీరుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 22.31 గుంటల భూమిని రైతులు ఇవ్వగలిగితే సుమారు 12 వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో ఉప కాలువలు పూర్తి అయితే వ్యవసాయ రంగంలో పెద్ద మార్పు వస్తుందని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఇంకా పూర్తి కాలేని పిల్లకాలువల పనులు, భూసేకరణ సమస్యలు, నష్టపరిహారం అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించినట్లు చెప్పారు. అన్ని మండలాలకు సమానంగా సాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో ఎకరాకు రూ. 3.42 లక్షల నష్టపరిహారం మాత్రమే ఇవ్వడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పరిహారం పెంచాలని రైతులు డిమాండ్ చేస్తుండటంతో ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం లేకపోవడం ఇబ్బందిగా మారింది తాను ఎమ్మెల్యేగా గెలిచినా తన పార్టీ ప్రభుత్వం లేకపోవడం వల్ల నిధులు మంజూరు చేయించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తానని అన్నారు. ప్యాకేజీ-13లో ఇంకా 2 కిలోమీటర్లు పెండింగ్ సిద్దిపేట ఆర్డీవో సదానందం వివరాల ప్రకారం, ప్యాకేజీ-13లో మొత్తం 28 కిలోమీటర్ల కాలువ పనుల్లో 53 మంది రైతులకు సంబంధించిన 22.31 ఎకరాల భూమి విషయంలో కేవలం 2 కిలోమీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.పరిహారం పెంపు కోసం కృషి చేస్తామని, రైతులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కాలువల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం పచ్చని పంటలతో కళకళలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లి శేఖర్ రెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర రావు ఎంపీడీ అఫ్జల్‌ఉద్దీన్, ఏఈలు సుమన్, రామ్ కుమార్, ఎంపీఓ కపూర్ ఖాద్రి, పాటు తదితరులు పాల్గొన్నారు.

**పరిహారం తక్కువగా ఉండటంతో పనులు నిలిపివేత**

పోసాన్‌పల్లి భూ నిర్వాసితుడు లక్ష్మీపతి మాట్లాడుతూ, గతంలో మాజీ మంత్రి హరీష్ రావు ఎకరాకు రూ.10 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదన్నారు. తక్కువ పరిహారం కారణంగా రైతులు పనులను అడ్డుకున్నారని చెప్పారు.



## దౌల్తాబాద్ అభివృద్ధికి సీసీ రోడ్ల శంకుస్థాపన

దౌల్తాబాద్ (ఏప్రిల్ 10 )

దౌల్తాబాద్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ అనురాధ రమేష్, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా దశలవారీగా ప్రతి వీధిలో సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగవుతాయని, అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస గౌడ్, మాజీ పాక్స్ డైరెక్టర్ బుడ్డ రమేష్, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డ్ సభ్యులు ఆల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం, జీర్కపల్లి నాగమణి నర్సింలు, విస్లావత్ లక్ష్మి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**- అన్నా నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని అంటూ జీవన్ రెడ్డి వాఖ్య**

**- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం**

**- ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు**



వుదయం,సిద్దిపేట బ్యూరో (ఏప్రిల్ 10)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో మార్కుక్ మండలంలోని ఎర్రవెల్లి నివాసంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నా నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని అంటూ జీవన్ రెడ్డి వాఖ్యనించారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనియ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు వసంత సురేశ్, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.